# ఫర్టిలైజర్ షాప్ లలో అకస్మాత్తుగా తనిఖీలు చేసిన గజ్వేల్ సి ఐ మహేందర్ రెడ్డి

- స్థానిక ఎస్సై చంద్రమోహన్,
- వ్యవసాయ అధికారి వసంతరావు
- నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం : రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలనీ పంటకాలం పూర్తయ్యే వరకు దగ్గర ఉంచుకోవాలని రైతులతో అన్నారు. విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగిందనీ అన్నారు. అదేవిధంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ ఫర్టిలైజర్ ను పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూస్తే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారులు తెలియజేయాలని అన్నారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి గడప ప్రతిష్ఠ

**చేర్యాల, జూన్ 2 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో విశ్వ బ్రాహ్మణుల కుల దైవం అయిన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన గుడికి గడప ప్రతిష్ఠ చేశారు ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల పద్మ ఏకానందం మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిని పెద్ద ఎత్తున నిర్మించబోతున్నామని, దానికి ఈరోజు గడప ప్రతిష్ఠ చేయడం జరిగింది అని తెలిపారు..త్వరలో గుడి నిర్మాణం కూడా పూర్తి చేస్తామని, ఆ పండుగ కూడా అంగరంగ వైభవంగా చేస్తామని పద్మ ఏకానందం తెలిపారు...కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కుల బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**మద్దూరు, జూన్ 2 ( సిద్దిపేట పవర్)** రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలో జాతీయ జెండా ను ఆవిష్కరణ చేశారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదర్శప్రాయంగా నడుస్తుంది అని, దీనికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు.. అదే అమర వీరులందరికీ నివాళులు అర్పించారు.. కార్యక్రమంలో మద్దూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం ,చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి,బోయిని శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వుట్ల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముస్యాల మనోహర్, మండల సీనియర్ నాయకులు మారెళ్ళ భాస్కర్ రెడ్డి, రామడుగు బాలరాజు, మండల కార్యదర్శి బూర్గు శంకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శి తోడింగుల భాస్కర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబచ్చల శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం.

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు,బోయిని స్వామి మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్స వేడుకలు గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని సోమవారం విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తులకు అన్నప్రసాదం అందజేయడం జరిగిందని ఈరోజు అమ్మవారికి వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, అమ్మ దయతో సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు, శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోయిని స్వామి, ఉపాధ్యాక్షుడు కుంట శ్రీను, మత్స్య శాఖ అధ్యక్షుడు కుంట సత్యం, ఉపాధ్యక్షుడు చింతకాయల స్వామి, కోశాధికారి నారని శ్రీధర్, డైరెక్టర్లు కుంట స్వామి, కొంతం స్వామి, నారని మల్లేశం, కుంట బాల్ చంద్రం చింతకాయల కనకయ్య, కుంట సత్తయ్య, నర్సింలు మల్లేశం కుంట బాబు చింతకాయల రవీందర్ నారని రమేష్ నారని రాజు కుంట యాదగిరి కుంట శ్రీను జనార్ధన్ బోయిని నర్సింలు నారని కర్ణాకర్ నారని చిన్న సత్తయ్య, కొంతం నర్సింలు గ్రామస్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినవోత్సవం

**చిన్నకోడూర్, జూన్ 2 (సిద్దిపేట పవర్):** మండల కేంద్రంలో ఆయా గ్రామాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆయా కార్యాలలోని జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా, కళ్యాణ మహోత్సవం

**శాసనమండలి మండలి చైర్మన్ బండ ప్రకాష్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా కళ్యాణ మహోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి చైర్మన్ బండ ప్రకాష్, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా కళ్యాణ మహోత్సవం వేడుకలు గత రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని సోమవారం విగ్రహాన్ని ప్రతిష్ఠించి, భక్తులకు అన్న ప్రసాదం అందజేయడం జరిగిందని, అమ్మవారికి వడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, అమ్మ దయతో సకాలంలో వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందని అన్నారు. శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా చుట్టుపక్క గ్రామాల ప్రజలు అందరూ హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతుల లింగం, కొట్టాల యాదగిరి, డాక్టర్ కృష్ణ, గుంటుకు శ్రీను, గుంటుకు రాజు,గురువన్న పేట తాజమాజి సర్పంచ్ బచ్చలి తిరుపతి, ఇండ్ల కనకయ్య ముదిరాజ్, బోయిని కనకయ్య, గాండ్ల కనకయ్య, గాండ్ల మల్లేశం, రెడ్డమైన లింగం, చిన్న ప్రవీణ్, రెడ్డమైన భాస్కర్, బోయిని ఎగొండ, దొడ్ల నరేష్, గాండ్ల సాయిలు, బొబ్బాయి పల్లి గ్రామస్తులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి బియ్యం ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి**


**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన బరిగే లలిత అనారోగ్యం తో మృతిచచెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం రూపాయలు 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటుగా ఇటిక్యాల సుధాకర్ రెడ్డి కుకునూరి కృష్ణ జూపల్లి మహేందర్ బోయిని పుల్లయ్య దెశెట్టి భాస్కర్ జూపల్లి మహేందర్ అనేమైన కనకయ్య తదితరులు ఉన్నారు.



## పట్టించుకోని ప్రభుత్వాసుపత్రి వైద్యుడు

**చేర్యాల, జూన్ 2 (సిద్దిపేట పవర్)** చేర్యాల పట్టణంలో ఉన్న ప్రభుత్వాసుపత్రి లో పని చేస్తున్న పని చేస్తున్న డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి..వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన దాసరి అనిల్ కుమార్ పాపను 01/06/2025 రోజున రాత్రి 11 గంటల సమయంలో హాస్పిటల్ కి తీసుకొచ్చారు..అపుడు అక్కడ విధులు నిర్వహిస్తున్న డా. కల్యాణ్ చక్రవర్తి దగ్గరికి వెళ్ళి అనిల్ మా పాప తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుంది ఒక సిరప్ ఇవ్వగలరు అని అడిగారు..దానికి డాక్టర్ మాట్లాడుతూ సచ్చిపోయే వారికి సిరప్ లు ఏం ఉండవు, గ్లూకోజ్ లు, ఇంజెక్షన్ లు మాత్రమే ఉంటాయని సమాధానం ఇచ్చాడు..అదే విధంగా నేను ఇక్కడే పని చేయాల్సిన అవసరం లేదు ఎక్కడ కుర్చీ వేసుకొని కూర్చున్న నాకు డబ్బులు వస్తాయని డా కల్యాణ్ ఘాటుగా సమాధానం ఇచ్చాడు.. ఇదే విషయంపై దాసరి అనిల్ ఉన్నతాధికారులకు డాక్టర్ పై ఫిర్యాదు చేశారు..ప్రజలను పట్టించుకోవాల్సిన డాక్టర్ లే ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుంది అని అనిల్ విచారణ వ్యక్తం చేస్తూ, తక్షణమే డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు అనిల్ విన్నవించాడు..




తేది : 02-06-2025
శ్రీయుత గౌరవనీయులైన చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి గారికి...
అయ్యా !



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినవోత్సవం

**చిన్నకోడూర్, జూన్ 2 (సిద్దిపేట పవర్):** మండల కేంద్రంలో ఆయా గ్రామాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆయా కార్యాలలోని జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**చిన్నకోడూర్, జూన్ 2 (సిద్దిపేట పవర్):** తాటి చెట్టు పైనుండి కిందపడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి మాచాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొల్లపెల్లి. చంద్రశేఖర్ గౌడ్ ఉదయం తాటి చెట్లను గీయడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు పై నుండి కింద పడ్డాడనీ గ్రామస్తులు తెలిపారు. తీవ్ర గాయాలు కావడంతో సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తీసుకుపోవాలని డాక్టర్లు సూచించారు. దీనితో కుటుంబ సభ్యులు కరీంనగర్ కు తరలించారు.



## నేడు ప్రారంభించవలసిన రాజీవ్ యువ వికాసం వాయిదా ఆందోళనలు చెందవద్దు

**ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి .అజ్మత్ హాలీ**

**సిద్దిపేట,జూన్ 2 (సిద్దిపేటపవర్ ):** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు ప్రారంభించవలసిన యువ వికాస్ పథకాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది అన్నారు. ఈ సందర్భంగా ఎన్ .ఎస్ .యు ఐ. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి .హజ్మత్ హాలీ మాట్లాడుతూ ఊహించిన దాని కంటే ఎక్కువగా దరఖాస్తులు రావడంతో జాబితాను నిశితంగా పరిశీలించినంకనే అర్హులను ప్రకటించాలని నిర్ణయించిందన్నారు. అనర్హులు ఈ ప్రోత్సాహం అందకుండా చూడాలంటూ వినతులు రావడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుందని. జూన్ 5న జరిగే క్యాబినెట్ లో ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, ఎన్ .ఎస్.యు ఐ పట్టణ అధ్యక్షులు సాయి ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెంది శ్రీనివాస్, మధు, నవీన్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.








## మృతురాలు కుటుంబానికి 5000/ వేల ఆర్థిక సహాయం అందజేత

**చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్**
**చిలుకూరి మధుసూదన్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన బరిగే లలిత అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిలుకూరి బాల్ రెడ్డి ట్రాస్ట్ చైర్మన్ బీ ఆర్ యస్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం తెలిపి సానుభూతి తెలిపారు. మృతురాలు కుటుంబానికి 5000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటుగా బీ ఆర్ యస్ గ్రామ అధ్యక్షులు జూపల్లి మధు మాజీ ఎంపీటీసీ కొన్నే జయమ్మ, గ్రామ యూత్ నాయకులు జూపల్లి బంగారి బోయిని పుల్లయ్య రాంచంద్రం పొకల మ్యాడమైన సిద్దులు కొన్నే స్వామి మంత్రి జయరాములు తదితరులు ఉన్నారు.

## అక్రమ వెంచర్ లో ప్లాట్లు కొని నా పై నిందల...

- **రాజకీయంగా నా ఎదుగుదలను ఓర్వలేకే ఆరోపణలు**
- **సర్వే నెంబర్ 2000 లో ఉన్న 4 ఎకరాలు మాకు చెందిన భూమి**
- **నీరసన తెలిపిన వారిపై పోలీస్ స్టేషన్ పిర్యాదు**
- **కోర్ట్ ద్వారా లీగల్ నోటీసులు పంపిస్తా..**
- **కాంగ్రెస్ నాయకుడు అలకుంట మహేందర్**

**సిద్దిపేట:**

అక్రమ వెంచర్ లో ప్లాట్లు కొన్న కొంతమంది తనపై అనవసరం ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు అలకుంట మహేందర్ ఆరోపించారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ పట్టణంలోని 2000 సర్వే నెంబర్ లో సేత్వర్ రికార్డు ప్రకారం కూడా ఉండాల్సిన మొత్తం భూమి 4 ఎకరాలు మాత్రమే కాగా వీరికి ఎవరైతే వీరికి రిజిస్ట్రేషన్ చేసినట్లు చూపుతున్నారో వారు face reg.documents క్రియేట్ చేసి అనగా ఇట్టి sy no 2000 యందు మొత్తం విస్తిరణం 4 ఎకరాలకు బదులుగా 18 ఎకరాలు ఉన్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి సాయి కృష్ణ రియల్ ఎస్టేట్ పేరుతో కబ్జా చేశారని ఆరోపించారు ఈ నాలుగు ఎకరాలు పక్కన చేసిన సాయి కృష్ణ రియల్ వెంచర్ లో ఉన్న సర్వే నెంబర్ వేరని కాని వెంచర్ యజమానులు 2000 సర్వే నెంబర్ ను కూడా అందులో కలిపేసున్నారు.





## అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న పూజల హరికృష్ణ.

**సిద్దిపేట రూరల్**

సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో జరిగిన శ్రీ గంగాభవాని సమేత గంగాధర స్వామి కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా పూజల హరికృష్ణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని అమ్మవారి దీవెనలు సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ప్రజలందరి పైన ఉండాలని యావత్ తెలంగాణ ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మనస్పూర్తిగా కోరుకున్నారు. అనంతరం గంగాపుత్ర సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూనియన్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీం ముద్దీన్ , కౌన్సిలర్ ఎల్లమ్ యాదవ్ , పూజల గోపి కృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల వెంకట్ , దుబ్బాక శ్రీనివాస్ ,రామస్వామి రఘుపతి , చెంది శ్రీనివాస్ ,మనోహర్ రెడ్డి , యాదగిరి, సందీప్,యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ,ప్రవీణ్ ,అజ్మత్ , ప్రతాప్, నవీన్ , అరవింద్, మధు, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు





**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సిద్దిపేట జిల్లా జాతీయ జెండాను ఎగరవేశారు అమరుల త్యాగాలను స్మరించుకుంటూ,చేర్యాల పోలీస్ స్టేషన్లో జాతీయ జెండా ఆవిష్కరించిన చేర్యాల సర్కిల్ CI L. శ్రీను గారు, ఈ కార్యక్రమంలో SI నీరేష్ గారు, PS సిబ్బంది పాల్గొన్నారు...**





# తెలంగాణ విజన్ తో ప్రభుత్వం ముందుకు సాగుతుంది

**మంత్రి పొన్నం**

**సిద్దిపేట పవర్:**

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.;

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రంగదాంపల్లి చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.అనంతరం సిద్దిపేట ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఫ్రొ,, జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. డిగ్రీ కాలేజీ క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో పాల్గొని జెండా ఎగురవేశారు. జాతీయ గీతాన్ని ,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమం ,అభివృద్ధిపై తన ప్రసంగంలో వివరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సత్కారం చేశారు.రైతుకు నేస్తం నాణ్యమైన విత్తనం పథకం ద్వారా రైతులకు విత్తనాల బాగ్ లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ ,సిపి అనురాధ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుంది : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

**సిద్దిపేట పవర్:**

సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల వద్ద గల బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని, కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఈ మేరకు ప్రజలకు, బీఆర్ఎస్ నాయకులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మరో పథకానికి మంగళం పాడినట్టేనా??

**మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు**



**చేర్యాల, జూన్ 2 (సిద్దిపేట పవర్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తాం అని చెప్పిన రాజీవ్ యువ వికాసం పథకానికి మంగళం పడినట్లేనా అని చేర్యాల మండల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోతి దాసు ప్రశ్నించారు..ఈ సందర్భంగా కోతి దాసు చేర్యాల లో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి అప్లై చేసుకున్న అభ్యర్థుల్లో సగం మందికి సిబిల్ స్కోర్ లేదు అని తిరస్కరించారు.. ఈరోజు అర్హులైన వారికి పథకం అందచేస్తామని చెప్పి పథకాన్ని ప్రారంభించడం మరింత ఆలస్యం అవుతుంది అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉంది అని దాసు తెలిపారు..అన్ని పథకాల లాగానే పేరుకే పరిమితం అవుతోంది అని తెలిపారు..ఇప్పటికీ అయిన ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేయాలని కోతి దాసు డిమాండ్ చేశారు

## తెలంగాణ జాతి పీత కెసిఆర్

**సిద్దిపేట పవర్** జగదేవపూర్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమం ఫలితమే తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు ఎంతో మంది పోరాట ఫలితం తెలంగాణ అవతరణ ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా ఎంతో మంది త్యాగ మూర్తిలు 1969నుండి విద్యార్థులు ప్రాణాలు అర్పించి పోరాటాలు చేసి మలి దశ పోరాట యోధులు ఒక శ్రీకాంత్ చారి కాన్స్టేబుల్ కిష్టయ్య ఉద్యమ స్పూర్తితో యువత పనిచేలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కవిత శ్రీనివాస్ రెడ్డి దాచారం కనకయ్య మచ్చా గణేష్ కనకయ్య ఇస్మాయిల్ బత్తిని శ్రీనివాస్ కొంపల్లి మహేష్ బీ ఆర్ యస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బీసీ రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** రాగుల రాజు ముదిరాజ్ జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన కార్యక్రమంలో భాగంగా జగదేపూర్ మండలం హరితసేన ఇంచార్జ్ తిగుళ్ల బాలకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక జగదేపూర్ ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కొత్త శ్రీనివాస్ రెడ్డి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సిహెచ్ రాజేశ్వరరావు రాగుల రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇన్చార్జ్ అనిల్ మొగిలి , లింగారెడ్డి పల్లి ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి గంధ్ర శ్రీ కాంత్ రంగా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

